సినిమా ప్రత్యేక అనుబంధం
suryachitramagazine@gmail.com
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 14 మార్చి 2025



# హైప్ కోసం హద్దులు దాటుతున్నారా?

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 14 మార్చి 2025


# హైప్ కోసం హద్దులు దాటుతున్నారా?

డాన్స్ అంటే సంగీతానికి అనుగుణంగా శరీర కదలికలతో భావాలను తెలియజేసే ఓ అద్భుమైన కళ. మరి ఆ కళను ఈ మధ్య డాన్స్ మాస్టర్లు మంటగలుపుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. నేటి ట్రెండింగ్‌లో ఉన్న పాటలు. ఈ విధమైన హుక్ స్ప్టెప్పులను ఎక్కువగా శేఖర్ మాస్టర్ హీరో హీరోయిన్లతో వేయిస్తున్నారు. దాంతో శేఖర్‌మాస్టర్‌కి అసలు డాన్స్ వచ్చా... ఇలా వల్గర్ స్ప్టెప్పులతో ఇదే డాన్స్ అన్నట్లు వల్గారిటీతో ఏదో హైప్ క్రియేట్ చేస్తున్నాడా? శేఖర్‌మాస్టర్ వేయిస్తున్నవి స్ప్టెప్పులేనా? హైప్ కోసం హద్దులు దాటే స్టెప్పులు వేయిస్తున్నారా అని సోషల్‌మీడియాలో చర్చ సాగుతుంది.





ఒకప్పుడు సినిమాలో డ్యాన్స్ అంటే హీరో.. హీరోయిన్ ఒకరిని ఒకరు ముట్టుకోకుండా చేసేవారు. ఆ తరువాత కాలం మారింది. స్టెప్పులు మారాయి. పాటకి.. సన్నివేశానికి తగ్గట్టు డాన్స్ చేయడం అన్నది కామన్ అయిపోయింది. ఇక ప్రజంట్ ట్రెండ్‌లో అయితే కొత్త.. కొత్త.. స్టెప్పులను కనుక్కుని మరీ హీరో... హీరోయిన్లు డాన్స్ అదరగొట్టేస్తున్నారు. సాయిపల్లవి.. శ్రీలీల వంటి డాన్సర్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. శరీరాన్ని ఒకవైరు తిప్పినట్టు తిప్పేస్తారు. అసలు ఈమె బాడీలో ఎముకలు ఉన్నాయా అన్న డవుట్ కూడా ఒకానొక సమయంలో రాక మానదు అన్నట్లు ఉంటది వారిద్దరి డాన్స్. అప్పటి హీరోన్స్‌లో అలా రాధ చాలా అద్భుతమైన డాన్స్ చేసేది. రాధ డాన్స్ స్పీడ్‌ని చిరంజీవి కూడా అందుకోలేకపోయేవారట. అంత స్పీడ్‌గా డాన్స్ చేసేది.

మరి ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల కాలంలో సినిమా పాటల హుక్ స్టెప్పులు కేవలం డ్యాన్స్ మూమెంట్స్‌కు పరిమితం కాకుండా, కాంట్రవర్సీలతో హాట్ టాపిక్ గా మారుతున్నాయి. హుక్ స్టెప్పుల పేరుతో హీరోలు, హీరోయిన్లు చేస్తున్న కొన్ని మోషన్స్ పై విమర్శలు పెరిగిపోతున్నాయి. ఈ ట్రెండ్‌ను గతంలో కొన్ని పాటల్లో గమనించగలిగినా, తాజాగా ఈ అంశం మరింత హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా 'మిస్టర్ బచ్చన్', 'డాకు మహారాజ్', 'రాబిన్ హుడ్' వంటి సినిమాల్లోని ఐటమ్ సాంగ్స్, రొమాంటిక్ నంబర్లు ఇప్పుడు డిబేట్‌కు దారి తీస్తున్నాయి. ఆ మధ్య, 'మిస్టర్ బచ్చన్' సినిమాలో రవితేజ, భాగ్యశ్రీ బోర్సే జంటగా స్టెప్పులు వేసిన పాటలో కొన్ని స్టెప్పుల పై నెటిజన్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రవితేజ తన చేతులను హీరోయిన్ బ్యాక్ ప్యాకెట్ లో పెట్టడం పట్ల కొందరు ప్రేక్షకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశంపై దర్శకుడు హరీష్ శంకర్ వివరణ ఇచ్చినా, పాటపై నెగెటివ్ టాక్ కొనసాగింది. ఇదే తరహాలో సంక్రాంతికి విడుదలైన 'డాకు మహారాజ్' సినిమాలో బాలకృష్ణ, ఊర్వశి రౌతేలా పై రొటీన్ మాస్ స్టెప్పులు ట్రోల్‌కు గురయ్యాయి. దబిడి దిబిడే అనే ఆ పాటలో ఊర్వశి బ్యాక్ పై కొట్టినట్లు కంపోజ్ చేయడం విమర్శలకు దారి తీసింది.

ఇలాంటి సాంగ్స్‌లో మితిమీరిన రొమాన్స్ ఎక్కువైందనే కామెంట్స్ కూడా వచ్చాయి. ఇక రీసెంట్‌గా, 'రాబిన్ హుడ్' సినిమాలోని 'అది దా సర్ ప్రైజు' అనే పాటలో కేతికా శర్మ చేసిన హుక్ స్టెప్స్ మరో వివాదంగా మారుతోంది. ఈ పాటలో ఆమె మల్లెపూల ఆభరణాలతో స్టెప్పులు వేస్తున్న తీరు, అలాగే నడుమును ఫ్లాట్ చేస్తూ డిజైన్ చేసిన డ్యాన్స్ మూమెంట్స్ నెట్టింట్లో వైరల్ అయ్యాయి. హుక్ స్టెప్పుల పేరుతో డ్యాన్స్ మూమెంట్స్‌ను మరీ ఘాటుగా తీసుకెళ్లడం అనేది ఓ ట్రెండ్‌గా మారిందని, ఇది కొంతవరకు అసహజంగా ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. హైప్ కోసం హద్దులు దాటుతున్నారా? ఊహించని విధంగా కాంట్రావర్సీకి దారి తీసిన ఈ మూడు పాటలకు కూడా శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించడం ఆశ్చర్యం. స్పెషల్ సాంగ్స్ అంటే ఎక్కువగా శేఖర్ మాస్టర్ బెస్ట్ ఛాయిస్ అనేలా ఇండస్ట్రీలో గుర్తింపు ఉంది. అయితే ఆయన ఈమధ్య ఘాటైన స్టెప్పులతో కాంట్రవర్సీలో నిలుస్తుండడం అలవాటుగా మారింది అనేలా కామెంట్స్ అందుకుంటున్నారు.

## 'అది ద సర్ ప్రైజ్'.... ఏంది ఈ సర్ ప్రైజ్

నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో 'రాబిన్ హుడ్' సినిమా రూపొందింది. చిత్ర యూనిట్ 'అది దా సర్ ప్రైజ్' అనే సాంగ్ ను వదిలారు. ఇది సినిమాలో స్పెషల్ సాంగ్. కేతిక శర్మ బృందంపై ఈ పాటను చిత్రీకరించారు. జీవీ ప్రకాశ్ కుమార్ బాణీ కట్టిన ఈ పాటకి చంద్రబోస్ సాహిత్యాన్ని అందించాడు. శేఖర్ మాస్టర్ ఈ పాటకు కొరియోగ్రఫీని అందించాడు. ఈ తరహా పాటలు మాస్ ఆడియన్స్ ను దృష్టిలో పెట్టుకునే కంపోజ్ చేస్తూ ఉంటారు. ఈ పాట విషయంలో కేతిక వేసిన ఒక 'హుక్ స్టెప్' మరీ అభ్యంతరకరంగా ఉందనే టాక్ సోషల్ మీడియాలో నడుస్తోంది. తన స్కర్టును తనే ముందుకు లాగుతూ కేతిక వేసిన ఈ హుక్ స్టెప్ చూడటానికి చాలా ఇబ్బందికరంగా ఉందని అంటున్నారు. శేఖర్ మాస్టర్ కాస్త మోతాదు తగ్గించాలనే కామెంట్లు పెడుతున్నారు.

అయితే ఒక పాట స్క్రీన్ పై కనిపించింది అంటే దర్శకుడి నిర్ణయం కూడా అందులో భాగమే. అతను ఓకే చెబితేనే మాస్టర్ కూడా అదే తరహాలో ముందుకు వెళతాడు. ఇక ఈ మూడు పాటలకు అందించిన కొరియోగ్రఫీ లో అందాల ప్రదర్శన కంటే మాస్ మూమెంట్స్‌ను మిక్స్ చేయడం ఎక్కువగా కనిపిస్తోంది. గ్లామర్ పాటలు ఎప్పటినుంచో తెలుగు సినిమాలో ఉన్నాయి, కానీ గతంలో పాటలకు ఒక క్లాస్ ఉండేది. ఇప్పుడు మాత్రం, వాటిని హాట్ హుక్ స్టెప్పుల పేరిట ప్రేరేపించేలా తీర్చిదిద్దుతున్నారని, స్పెషల్‌సాంగ్.. గ్లామర్ అన్న పేరుతో హద్దులు దాటుతున్నాయా? అనే డిబేట్ నడుస్తోంది. ఇకపోతే, ఈ హుక్ స్టెప్పులపై సినిమా యూనిట్లు మాత్రం ప్రత్యేకంగా స్పందించలేదనే చెప్పాలి.

(మిగతా 3వ పేజీలో...)





సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com



(2వ.. పేజీ తరువాయి)

దర్శకులు, కొరియోగ్రాఫర్లు వీటిని యూత్‌ను ఆకర్షించే అంశంగా చూస్తున్నారేమో కానీ, సోషల్ మీడియాలో మాత్రం దీనిపై హీట్ పెరుగుతోంది. ట్రెండ్ పేరుతో పాటలను కంట్రవర్సీగా మార్చడం, వైరల్ చేయడం ఆడియన్స్‌ను ఎంతవరకు ఆకర్షిస్తుందో కానీ, విమర్శలు పెరిగే అవకాశం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. సినిమాలు మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకోవడం కోసం పాటల హుక్ స్టెప్పులు వేస్తున్నారనే విషయంలో ఎవరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. కానీ, కొన్నిసార్లు ఈ స్టెప్పులు అసహజంగా అనిపించడం, అవి గ్లామర్‌ను మించి మరీ ఘాటుగా ఉండడం వంటివి ట్రోలింగ్‌కు గురయ్యేలా చేస్తున్నాయి. చూడాలి మరి, ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగుతుందా, లేక ప్రేక్షకుల అభిప్రాయాలను గమనించి మేకర్స్ కాస్త వెనక్కి తగ్గుతారా అనేది. అయినా స్పెప్పులు అనేవి ప్రజంట్ డాన్స్ షోలలో వేసే చిన్న చిన్న డాన్స్ మాస్టర్లు కూడా అద్భుతంగా కంపోజ్ చేస్తున్నారు. మరి వారే ఆ రేంజ్‌లో కంపోజ్ చేస్తుంటే సీనియర్లు ఇంకెంత బాగా చేయవచ్చు. కొత్తగా స్పెప్పులు వేయించడం మానేసి అసభ్యకరంగా తీయవలసిన అవసరం లేదని ఓ వాదన నడుస్తుంది. ఇది డాన్స్‌లా లేదని కేవలం డాన్స్‌మాస్టర్ పైత్యం కనబడుతుందని సోషల్ మీడియాలో కొందరు అభిప్రాయపడుతున్నారు.





16 మే 1985న ఉత్తరప్రదేశ్‌లోని అగ్రాలో ఓ రాజ్‌పుత్ కుటుంబంలో జన్మించారు సోనాల్ చౌహాన్. నోయిడా, ఢిల్లీలలో చదువుకున్న ఈ ముద్దగుమ్మ.. 2005లో మలేషియాలో జరిగిన మిస్ వరల్డ్ టూరిజం కాంటెస్ట్‌లో పాల్గొని కిరీటం దక్కించుకున్నారు. ఈ ఘనత సాధించిన తొలి భారత యువతిగా సోనాల్ రికార్డుల్లోకెక్కారు. అనంతరం మోడలింగ్‌లోకి దిగిన ఈ సోనాల్ చౌహాన్.. పలు ప్రముఖ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేశారు. అనంతరం సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ రాజ్‌పుత్ భామ బాలీవుడ్ స్టార్ హిమేష్ రేష్మియా నటించిన ఆప్‌కీ సరూర్ ద్వారా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టారు. 2008లో వీఎన్ ఆదిత్య దర్శకత్వంలో వచ్చిన రెయిన్ బో ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి తన అందం, క్యూట్ లుక్స్‌తో తెలుగు వారిని పలకరించారు. అనంతరం బోయపాటి శ్రీను దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన లెజెండ్ సినిమాలో హీరోయిన్‌గా నటించి బ్రేక్ అందుకున్నారు. ఈ సినిమా ఘన విజయం తర్వాత సోనాల్ చౌహాన్‌కు ఆఫర్లు వెల్లువెత్తాయి. పండగ చేస్కో, సైజ్ జీరో, షేర్, డిక్టేటర్, రూలర్, ఎఫ్ 3, ఘోస్ట్, ఆదిపురుష్ సినిమాల్లో సోనాల్ చౌహాన్ నటించారు. గతేడాది బెంగాలీ, హిందీలలో తెరకెక్కిన దార్ద్‌లో సోనాల్ నటించారు. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే సోనాల్ చౌహాన్.. తన వ్యక్తిగత వివరాలు, సినిమాల సంగతులను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటారు.

# కథ ముందుగానే రివీల్ చేయడానికి అసలు కారణం అదే?



“క” సినిమా సూపర్ హిట్ తర్వాత సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న మూవీ “దిల్ రూబా”. ఈ సినిమాలో రుక్సర్ ఢిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. “దిల్ రూబా” చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. న్యూ ఏజ్ కమర్షియల్ మూవీగా ఈ నెల 14న హెూలీ పండుగ సందర్భంగా ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఇప్పటికే సాంగ్స్, టీజర్, ట్రైలర్ తో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకున్న “దిల్ రూబా” అన్ని వర్గాల ప్రేక్షకుల దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో వెల్లడించారు హీరో కిరణ్ అబ్బవరం.

– “దిల్ రూబా” సినిమా నిన్న ఫైనల్ గా చూసుకున్నాం. మూవీ ఔట్ పుట్ చూశాక చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్, ట్రైలర్ అందరికీ బాగా రీచ్ అయ్యింది. ఈ సినిమా వుమెన్ రెస్పెక్ట్ ఫీలయ్యేలా ఉంటుంది. మిగతా వారితో పాటు ఫీమేల్ ఆడియెన్స్ “దిల్ రూబా”ను బాగా ఇష్టపడతారు. 2గంటల 20నిమిషాల మూవీలో ఎక్కడా బోర్ ఫీల్ అవ్వరు. థియేటర్స్ నుంచి బయటకు వచ్చేప్పుడు ఒక మంచి మూవీ చూశామనే భావిస్తారు. “క” కంటే ముందు చేసిన సినిమా కదా ఇందులో కొత్తగా ఏదీ ఉండకపోవచ్చు అనుకుంటారు కానీ 10 టు 20 పర్సెంట్ సీన్స్ ఎక్కడైనా చూసినట్లు అనిపించినా మిగతా మూవీ మొత్తం న్యూ ఏజ్ కమర్షియల్ దారిలో వెళ్తూ ఆకట్టుకుంటుంది.

– “దిల్ రూబా”లో ఏదో ఉంటుందని ఎక్స్ పెక్ట్ చేయొద్దనే మేము ముందే ప్రెస్ మీట్స్ లో కథ రివీల్ చేశాం. లవ్ లోని మ్యాజిక్ మూవ్ మెంట్స్ ను ఎంజాయ్ చేస్తారు. హీరో క్యారెక్టరైజేషన్ బాగుంటుంది. మనం సారీ, థ్యాంక్స్ ఎలా పడితే అలా చెప్పేస్తుంటాం. కానీ హీరోకు అలా చెప్పడం నచ్చదు. సారీ, థ్యాంక్స్ మాటలకు ఒక విలువ ఉందనేది అతని వెర్షన్. ఎక్స్ లవర్ ప్రెజెంట్ లవర్స్ ను కలపడం కొత్తగా ఉంటుంది. ఇప్పటిదాకా మన సినిమాల్లో ఎక్స్ లవర్ వల్ల గొడవలు జరగడం, కామెడీగా చూపించడం జరిగింది. కానీ “దిల్ రూబా”లో ఎక్స్ లవర్ తో కూడా ఒక స్నేహాన్ని షేర్ చేసుకోవచ్చు, మోరల్ సపోర్ట్ ఇవ్వొచ్చనే మంచి పాయింట్ ను మా మూవీలో చూస్తారు. “క” సినిమా సక్సెస్ తర్వాత “దిల్ రూబా”లో మేము ఎంతవరకు ఏమేం ఛేంజెస్ చేసి బెస్ట్ ఔట్ పుట్ ఇవ్వగలమో అక్కడి వరకు మార్చాం.

– “దిల్ రూబా” సిద్ధు క్యారెక్టరైజేషన్ హైలైట్ గా ఉంటుంది. ఆ క్యారెక్టర్ ఎమోషనల్ డ్రైవ్ లో మూవీ సాగుతుంది. పూరి జగన్నాథ్ గారి సినిమాల్లో హీరోలు క్యారెక్టరైజేషన్స్ లా ఇందులో హీరో సిద్ధు నమ్మే సిద్ధాంతం, అతను చెప్పే మాటలు ప్రేక్షకులను ఆలోచింపజేస్తాయి. హీరో సారీ, థ్యాంక్స్ ఎందుకు చెప్పడు, అతని ఫ్యామిలీలో జరిగిన ఫ్లాష్ బ్యాక్ ఏంటి అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ఈ సినిమా చేసేప్పుడు నేను కూడా కొంత మారాను. ఊరికే సారీ, థ్యాంక్స్ చెప్పి ఆ మాటల విలువ తీయొద్దు అనుకున్నాను. మనిషి మోసం చేసినప్పటి నుంచే దేవుడు అతనితో మాట్లాడటం మానేశాడు, తప్పు చేయని ప్రతివాడూ హీరోనే, కానీ చేసిన తప్పు తెలుసుకున్నవాడు ఇంకా పెద్ద హీరో లాంటి హీరో చెప్పే డైలాగ్స్ హిట్టింగ్ గా ఉంటాయి. అన్ని ఎలిమెంట్స్ తో మూవీ అంతా ప్యాకేజ్ లా ఉంటుంది.

– “దిల్ రూబా”కు యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ బాగా కనెక్ట్ అవుతారు. ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఇబ్బందిపెట్టే ఒక్క మాట, ఒక్క సీన్ కూడా మూవీలో ఉండదు. నేను చేసిన సిద్ధు క్యారెక్టరైజేషన్ మీకు కంప్లీట్ గా నచ్చుతుంది. నేను ఇలాంటి హై క్యారెక్టర్ చేయలేదు. గతంలో నేను చేసిన చిత్రాల్లో సెటిల్డ్ పర్ ఫార్మెన్స్ చూశారు. ఈ చిత్రంలో నేను కొత్తగా కనిపిస్తా. ఎక్కువ రివీల్ చేయొద్దని ట్రైలర్ లో కొన్ని సీన్స్ కట్ చేయలేదు. థియేటర్ లో మూవీ చాలా ఇంటెన్స్ గా ఉంటుంది.

– మేము మూడేళ్ల క్రితమే ఈ సినిమా మొదలుపెట్టాం. అప్పటికి డ్రాగన్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు బిగిన్ కాలేదు. అయితే మా కంటే ముందు ఆ మూవీస్ రిలీజ్ అయ్యాయి. ఆ చిత్రాలతో మా దిల్ రూబాకు ఎలాంటి పోలిక ఉండదు. ఫ్రెష్ అప్రోచ్ లో మా మూవీ వెళ్తుంటుంది. తమిళ సినిమా కాస్త బాగున్నా ఇక్కడ ప్రమోషన్ చేసి రిలీజ్ చేస్తున్నారు. మన ఆడియెన్స్ ఆదరిస్తున్నారు. కానీ మనకు తమిళనాట అంత స్కోప్ ఉండటం లేదు. మనం ఆదరించినట్లు వాళ్ల దగ్గర మన సినిమాల ఆదరణ పొందడం లేదు.

– సినిమా నా పేరు మీద థియేటర్స్ లోకి వస్తుంది కాబట్టి నేను మూవీ మేకింగ్ లో ఎంతవరకు ఇన్వాల్వ్ అవ్వాలో అక్కడివరకు అవుతాను. హీరోగా అది నా బాధ్యతగా భావిస్తా. ఈ ఇయర్ నావి రెండు చిత్రాలు వస్తాయి. నెక్ట్స్ ఇయర్ నుంచి ఏడాదికి మూడు సినిమాలు కనీసం రిలీజ్ చేసుకునేలా ప్లాన్ చేస్తా. దిల్ రూబా తర్వాత వెంటనే కె ర్యాంప్ మూవీ ఉంటుంది.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 14 మార్చి 2025




అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి చాలా కాలం అయింది. ఈమె అక్కడ పెద్దగా సక్సెస్‌ను దక్కించుకో లేక పోయింది. అయినా సోషల్ మీడియాలో ఉన్న పాపులారిటీ కారణంగా ఎక్కువ ఆఫర్లు దక్కించుకుంది. సోషల్ మీడియాలో ఈమెకు దక్కిన గుర్తింపు కార ణంగా బాలీవుడ్‌లో ఫ్లాప్‌లు పడ్డా వరుసగా ఆఫర్లు అయితే వచ్చాయి. తాజాగా తెలుగులో ఎన్టీఆర్‌కి జోడీగా కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమాలో నటించింది. ఆ సినిమా మంచి విజ యాన్ని సొంతం చేసుకోవడంతో మొదటి కమర్షియల్ బ్రేక్‌ను దక్కించుకుంది. తెలుగులో ఈ అమ్మడు ప్రస్తు తం రామ్ చరణ్‌కి జోడీగా నటిస్తున్న విషయం తెల్సిందే. ఎన్టీఆర్‌తో దేవర సినిమాలో నటించి నటిగా ఆశించిన స్థాయిలో అలరించలేక పోయిన జాన్వీ కపూర్‌కి ప్రస్తుతం నటిస్తున్న రామ్ చరణ్ మూవీతో కచ్చితంగా మంచి మార్కులు వస్తాయని అంతా భావిస్తు న్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో రూపొందుతున్న సినిమాలో జాన్వీ కపూర్ పల్లెటూరు అమ్మాయిగా కనిపించబోతుంది. బుచ్చిబాబు మొదటి సినిమా ఉప్పెనలో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. కనుక ఈ సినిమాలోనూ జాన్వీ కపూర్ పాత్రకు మంచి ప్రాముఖ్యత ఉండటం ద్వారా టాలీవుడ్‌లో ఈ అమ్మడు మరింతగా ప్రేక్షకులకు చేరువ అయ్యే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు. జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. ప్రతి సారి జాన్వీ కపూర్ ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. ఏ ఔట్ ఫిట్‌లో అయినా జాన్వీ కపూర్ చాలా అందంగా ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు.

నేహామాలిక్

లేటెస్ట్ పిక్స్



సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 14 మార్చి 2025


టాలీవుడ్‌లో ప్రస్తుతం ఉన్న మినిమం గ్యారెంటీ హీరోల్లో విశ్వక్ సేన్ ఒకడు. 'ఈ నగరానికి ఏమైంది' నుంచి 'ఫలక్‌నుమా దాస్', 'హిట్: ది ఫస్ట్ కేస్', 'పాగల్', 'అశోక వనంలో అర్జున కళ్యాణం', 'ఓరి దేవుడా', 'దాస్ కా దమ్కీ', 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' దాకా వరుస హిట్లు కొట్టాడు విశ్వక్ సేన్. అయితే గత నవంబర్‌లో..టాలీవుడ్ టైర్-2 హీరోల్లో విశ్వక్ సేన్ ఒకడు. 'ఈ నగరానికి ఏమైంది', 'ఫలక్‌నుమా దాస్', 'హిట్: ది ఫస్ట్ కేస్', 'పాగల్', 'అశోక వనంలో అర్జున కళ్యాణం', 'ఓరి దేవుడా', 'దాస్ కా దమ్కీ', 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' లాంటి హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకున్నాడు విశ్వక్ సేన్. ఇక గత ఏడాది నవంబర్‌లో రిలీజ్ అయిన 'మెకానిక్ రాకీ' మూవీ విశ్వక్ సేన్ కెరీర్‌లో ఫస్ట్ ఫ్లాప్ మూవీగా నిలిచింది. ఆ తర్వాత మూడు నెలల్లోనే 'లైలా' మూవీని థియేటర్లలోకి తెచ్చాడు విశ్వక్ సేన్. ఇందులో



ఆకాంక్ష శర్మ హీరోయిన్. మరి ఇంతకీ ఈ ఆకాంక్ష శర్మ ఎవరని అనుకుంటున్నారా.? ఈ అమ్మడు మహేష్ బాబుతో ఓ యాడ్‌లో కూడా నటించింది. 'ఇచ్చుకుందాం బేబీ' అంటూ రిలీజ్ అయిన సాంగ్‌లో టూ పీస్ బికినీలో సెగలు రేపింది హీరోయిన్ ఆకాంక్ష శర్మ. టాలీవుడ్‌లో ఈమె కొత్త అయినప్పటికీ.. బాలీవుడ్‌లో ఈ అమ్మడు మంచి గుర్తింపు తెచ్చుకుంది. సింగర్ బాద్‌షాతో కలిసి పలు ఆల్బమ్స్ చేసిన ఆకాంక్ష.. హీరో టైగర్ ష్రాఫ్‌తో 'డిస్కో డ్యాన్సర్ 2' మూవీలో డ్యాన్స్ చేసింది. అంతేకాదు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి 'సంతూర్' యాడ్‌లో కూడా చేసింది ఈ బ్యూటీ. ఆ యాడ్‌లో కనిపించే 'సంతూర్' మమ్మీ మన ఆకాంక్ష శర్మనే.. ఈ సంతూర్ యాడ్ తర్వాత ఆకాంక్షను ఆఫర్లు వెతుకుంటూ వచ్చాయి. అందులో ఒకటి విశ్వక్ సేన్ 'లైలా' మూవీ.

సినిమా ప్రత్యేక అనుబంధం
దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com

శుక్రవారం 14 మార్చి 2025



నిధి అగర్వాల్. బెంగుళూరుకు చెందిన ఈ అమ్మడు హైదరాబాద్‌లోనే పెరిగింది. చదువు మధ్యలోనే నటనపై ఆసక్తితో మోడిలంగ్ రంగంలోకి అడుగుపెట్టింది. అక్కినేని నాగచైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ కావడంతో నిధికి సరైన గుర్తింపు రాలేదు. ఆ తర్వాత మిస్టర్ మజ్ను సినిమాతో మరోసారి ప్రేక్షకులను అలరించింది. కానీ రెండోసారి సైతం ఆమెకు నిరాశ ఎదురైంది. ఆతర్వాత మంచి హిట్ అందుకుంది. అలాగే మజ్ను సినిమా తర్వాత గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ బ్యూటీ. కానీ డైరెక్టర్ పూరి జగన్నాథ్, రామ్ పోతినేని కాంబోలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. దీంతో సౌత్ ఇండస్ట్రీలో ఈ అమ్మడు క్రేజ్ మారిపోయింది. ఈ సినిమాలో తన అందంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరసన హరి హర వీరమల్లు చిత్రంలో నటిస్తుంది. అలాగే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ జోడిగా రాజాసాబ్ చిత్రంలో కనిపించనుంది. ఈ రెండు సినిమాలు శరవేగంగా షూటింగ్ జరుపు కుంటున్నాయి.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com





రుహానీ శర్మ ఒక్క ఫోటో పెట్టిందంటే చాలు నెట్టింట లైక్స్ వర్షంలా కురుస్తుంటాయి. మోడ్రన్ డ్రెస్ అయినా.. సంప్రదాయ లుక్ అయినా సరే అభిమానులను కట్టిపడేయం ఈ బ్యూటీకే సాధ్యం అన్నట్లుగా ఉంటుంది. తెలుగులో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ కంటెంట్ ప్రాధాన్యత చిత్రాల్లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. చిలసౌ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రుహానీ శర్మ. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది ఈ సిమ్లా సుందరి. ఆ తర్వాత తెలుగులో అందం, అభినయంతో నటనకు ఆస్కారమున్న చిత్రాల్లో నటించింది. మోడ్రన్ డ్రస్సులో ఈ బ్యూటీ ఫోటోలు పిచ్చెకిస్తున్నాయి.

బాలీవుడ్ నటి నేహా మాలిక్ తాజాగా హాట్ ట్రీట్ ఇచ్చారు. సముద్రపు తీరాన బికినిలో అందాలు ఆరబోశారు. హాట్ భామ అందాలకు అందరి మైండ్ బ్లాక్ అవుతుంది. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే నేహా మాలిక్ ఎప్పటికప్పుడు తన హాట్ హాట్ ఫొటోస్ పోస్ట్ చేస్తూ అభిమానులను అలరిస్తుంటారు. అమ్మడి హాట్ అందాలకు ఫిదా కానీ వారుండరు. ప్రస్తుతం నేహా మాలిక్ చేతిలో సినిమాలు లేకున్నా సామాజిక మాధ్యమాలలో ఈ అమ్మడికు విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. నేహా పెట్టే ఒక్కో పోస్టుకు లక్షల్లో లైక్స్, కామెంట్స్ వస్తుంటాయి. ఉత్తర భారతదేశానికి చెందిన నేహా, బాలీవుడ్‌తో పాటు పలు మ్యూజిక్ వీడియోల్లో నటించి మెప్పించింది.





టాలీవుడ్‌లో గ్లామరస్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న మాళవిక శర్మ తన ఫొటో షూట్స్ తో కుర్రకారును గట్టిగానే ఆకట్టుకుంటుంది. సినిమాల్లో అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియా ద్వారా తన ప్రత్యేకమైన స్టైల్‌ను చూపిస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటోంది. ఇటీవలే ఈ భామ ఓ బోల్డ్ ఫోటోషూట్‌లో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. బ్లాక్ అండ్ వైట్ టోన్‌లో తీసిన ఈ ఫోటో ఆమె స్టన్నింగ్ లుక్స్‌తో వైరల్ అవుతోంది. మూడ్ ఫోటోగ్రఫీకి కొత్త దారులు వేసేలా మాళవిక చూపిన ఎక్స్‌ప్రెషన్స్ అభిమానులను మంత్రముగ్ధులను చేశాయి. 'నేల టికెట్' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగు పెట్టిన మాళవిక శర్మ, ఆ తర్వాత 'రెడ్' చిత్రంతో సక్సెస్ అందుకుంది. కానీ, అనంతరం ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో తమిళ సినిమాలకు వెళ్ళిపోయింది. ఇటీవల 'కాఫీ విత్ కాదల్', 'భీమా', 'హరోం హర' వంటి చిత్రాల్లో నటించినా, అవి పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 14 మార్చి 2025




అర్షియా ఖుల్లార్



తమిళ చిత్ర పరిశ్రమలో ఇటీవల అత్యంత చర్చనీయమైన పేరు దుషారా విజయన్ రాయన్, వేట్టయన్ సినిమాల విడుదలతో ఆమె పేరు తమిళనాడులో అన్ని వర్గాల ప్రేక్షకులకు పరిచయమైంది. దుషారా దుండిగల్ ప్రాంతానికి చెందిన ఈ నటి 2019లో సినీ పరిశ్రమలోకి ప్రవేశించింది. అప్పటినుంచి ఆమె తన నటనతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తూ తన ఖ్యాతిని నిత్యం పెంచుకుంటూ వెళుతోంది దుషారాను ముఖ్యంగా సాధారణ మధ్యతరగతి యువతి పాత్రలలో ప్రేక్షకులు ఇట్టే గుర్తుంచుకుంటారు ఆమె నటన ఆడియన్స్‌కి వెంటనే కనెక్ట్ అవుతుందని నిరూపించిన చిత్రం రాయన్. ఇందులో ధనుశ్ చెల్లెలుగా ఆమె చేసిన పాత్ర సహజంగా ప్రాణం పోసినంతగా కనిపించింది. ఈ సినిమాలో ఆమె నటన ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది. దీనితో ఆమె పేరు తెరపై మాత్రమే కాదు ప్రేక్షకుల ఇంట్లోనూ మార్మోగింది.

ఈ విజయంతో దుషారాకు వేట్టయన్ లో అవకాశం వచ్చింది ఇందులో ఆమె సాధారణ స్కూల్ టీచర్‌గా నటించింది. ఈ పాత్రలో దుషారా అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ అవినీతికి వ్యతిరేకంగా నిలబడే కీలక పాత్ర పోషించింది. కథ మొత్తం ఈ పాత్ర చుట్టూ తిరుగుతుండటంతో ఆమె ప్రతిభకు ప్రేక్షకుల నుండి విశేషంగా ప్రశంసలు లభించాయి.



వెంకీ కుడుముల దర్శకత్వంలో హీరో నితిన్ నటించిన 'రాబిన్ హుడ్' చిత్రం నుంచి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూడవ సింగిల్ "అది ధ సర్ప్రైజ్" ను విడుదల చేశారు. మొదటి రెండు పాటలు బ్లాక్ బస్టర్స్ అయిన తర్వాత ఈ పాటను ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించింది. టైటిల్‌కి తగినట్లుగా, ఈ పాట కేతిక శర్మ పాత్ర చుట్టూ ఉన్న ఆశ్చర్యకరమైన, హాస్యభరితమైన సంఘటనల శ్రేణిని ప్రదర్శిస్తుంది. జివి ప్రకాష్ కుమార్ బీట్‌లతో కూడిన హై-ఎనర్జీ మాస్ పాటను అందించారు. వీణ, నాదస్వరం జోడించడం వలన దానికి ప్రత్యేకమైన, క్లాసీ టచ్ వచ్చింది. ఈ ప్రత్యేక పాటలో కేతికా శర్మ తన అద్భుతమైన జాస్మిన్ బ్లౌజ్, ఎనర్జిటిక్ డాన్స్ మూవ్స్ తో తన గ్లామర్ ని జోడించి, పాటను విజువల్ ట్రీట్‌గా మార్చింది. సోషల్ మీడియాలో ఇన్స్టంట్ హిట్‌గా నిలిచిన ఈ పాట థియేటర్స్‌లో ప్రేక్షకులను డాన్స్ చేపించడం పక్కాగా కనిపిస్తుంది. నీతి మోహన్, అనురాగ్ కులకర్ణి తమ అద్భుతమైన గాత్రాలతో ఈ పాటకు ప్రాణం పోశారు, అకాడమీ అవార్డు గ్రహీత చంద్రబోస్ రాసినసాహిత్యం పాటకు అదనపు ఆకర్షణగా నిలిచింది.

విలక్షణ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ లేటెస్ట్ మూవీ 'శారీ'. ట్యాగ్‌లైన్: 'టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ'. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో, ఆర్జీవి-ఆర్వి ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవిశంకర్‌వర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మలయాళ భాషల్లో రూపొందిన 'శారీ' చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా రూపొందిన ఈ చిత్రాన్ని పలు యదార్థ ఘటనల ఆధారంగా నిర్మించారు. సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంపై ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు రామ్‌గోపాల్ వర్మ. మేడ్చల్‌లోని మల్లారెడ్డి ఇంజ నీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్స్ కాలేజీలో రామ్‌గోపాల్‌వర్మ, నటులు సత్య, ఆరాధ్య దేవి, నిర్మాత రవిశంకర్‌వర్మ, రాంగో పాల్‌వర్మ సోదరి విజయ పాల్గొన్నారు. ప్రస్తుతం సమాజంలోని సంబంధాలపై సోషల్ మీడియా ప్రభావం ఎంతవరకు ఉంది అనే విషయంపై విద్యార్థుల అభిప్రా యాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలు సుమారు 2,000 మంది విద్యార్థినీ విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం, అధ్యాప కులు పాల్గొన్నారు. ముందుగా రాంగోపాల్‌వర్మ మాట్లాడుతూ "భావి భారత నిర్మాతలకు గుడ్ ఈవెనింగ్! మరియు ప్రపంచ మహిళా దినోత్సవ శు భాకాం క్షలు!! నేను కూడా మీలాగే ఇంజనీరింగ్ స్టూడెంట్‌ని. నిజజీ విత సంఘటనల ఆధారంగా సైకలాజికల్ థ్రిల్లర్‌గా వస్తున్న 'శారీ' మూవీ సోషల్ మీడియా ప్రభావం దాని ద్వారా ప్రమాద భరితంగా జరుగుతున్న కొన్ని అంశాలను ముఖ్య కథాంశంగా తీసుకోవడం జరిగింది. సోషల్ మీడియాలో ఎవరెవరో ముక్కు మొహం తెలియని వాళ్ళతో పరిచయాలు పెంచుకుని, వాళ్ళ బ్యాక్‌గ్రౌండ్‌గానీ, ఫోర్‌గ్రౌండ్ గానీ తెలుసుకోకుండా గుడ్డిగా నమ్మేయడం వల్ల జరిగిన ఎన్నో ప్రమాదాల గురించి, భయంకర సంఘటనల గురించి మనం చాలా చాలా విన్నాం, చూసాం. అలాంటి నిజ జీవిత ఘటన ఆధారంగా తీసిన సినిమా ఈ 'శారీ'. సినిమాలోని విషయాలను మీతో పంచుకోవడానికి ఇక్కడకు రావడం జరిగింది" అన్నారు.





ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన చిన్న సినిమాలు సంచలనమైతే అందులో నటీనటులు ఓవర్ నైట్ లో ఫేమస్ అయిపోతారు. అలాంటి చిన్న సినిమాల్లో ఇటీవల రిలీజ్ అయిన ప్రదీప్ రంగనాద్ నటించి డ్రాగన్ ఒకటి. తెలుగు, తమిళ్‌లో ఈ సినిమా మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రదీప్ సంగతి పక్కన బెడితే ఇందులో సెకెండ్ హీరోయిన్‌గా నటించిన కయాదు లోహర్ బాగా ఫేమస్ అయింది. అమ్మడు స్కిన్ షోతో కుర్రాళ్లలో కాకలు పుట్టించింది. సొగసరి అందానికి యువత ఫిదా అవుతుంది. సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోనూ నిలిచింది. అప్పుడే తెలుగు సినిమాలు కూడా సైన్ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న ఓ సినిమాలో ఎంపికైందని సమాచారం. అయితే ఈ భామ కోలీవుడ్‌లో ఇద్దరు స్టార్ హీరోల అభిమానుల మధ్య పెద్ద చిచ్చే రేపింది. ఇటీవల ఓ కాలేజ్ ఈవెంట్లో అభిమానులు మీకు ఇష్టమైన హీరో ఎవరని అడిగితే తలపతి విజయ్ పేరు చెప్పింది. సర్ అంటే చాలా ఇష్టమని తెలిపింది. అందులోనూ విజయ్ నటించిన తేరి సినిమా ఎన్నిసార్లు చూసానో? తనకే తెలియదంది. అయితే ఇదే బ్యూటీ గతంలో తన అభిమాన హీరోగా ధనుష్ పేరు చెప్పింది.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. శివా శివా శంకర పాట, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రెండో టీజర్‌తో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచేశారు. ఈ సందర్భంగా ఓ బ్యూటీఫుల్ లవ్ మెలోడీ సాంగ్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు. విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటను రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. శ్రీమణి సాహిత్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ చిత్రీకరిం చిన తీరు, ఇక ప్రభు దేవా, బృందా కొరియోగ్రఫీ చేసిన విధానం, విష్ణు మంచు-ప్రీతి ముకుందన్‌ను చూపించిన తీరు, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది. శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను వెండితెరపై ఆవిష్కరించ బోతోన్నారు. విష్ణు మంచు కన్నప్పగా, అక్షయ్ కుమార్ శివుడిగా, ప్రభాస్ రుద్రుడిగా, కాజల్ పార్వతీ మాతగా ఈ చిత్రంలో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్‌లాల్, బ్రహ్మానందం వంటి అద్భుతమైన తారాగణంతో తెరకెక్కిన కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 14 మార్చి 2025

# వీర ధీర సూరన్ పార్ట్ 2



సినిమా ప్రత్యేక అనుబంధం

నేటి దినపత్రిక

సూర్య చిత్ర

www. suryaa.com



అవికాగోర్